
మరో ప్రజా సంకల్పం

సోమవారం, 12 అక్టోబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 6

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం
ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.



దోపిడీ ఉత్సవ్!

విజయవాడ ఉత్సవ్ పేరుతో టీడీపీ నేతల దందా

ఒక్కొక్కరు రూ.25 వేలు ఇవ్వాలని వ్యాపారులకు బెదిరింపులు!

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడ ఉత్సవ్ పేరిట తెలుగు తమ్ముళ్లు భారీ దోపిడీకి పాల్పడుతున్నారు. ఒకవైపు ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనం కోసం వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు అందడం లేదు. మరోవైపు విజయవాడ ఉత్సవ్ పేరిట వ్యాపారుల నుంచి టీడీపీ నేతలు డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనికి తోడు భక్తుల నుంచి కూడా టిక్కెట్లు తదితరాల పేరుతో భారీగానే దండుకుంటున్నారు. మరోవైపు ప్రభుత్వ స్థలాలను ఉత్సవ్ కోసం వాడుకుంటూ వ్యాపారుల నుంచి అద్దెలు వసూలు చేస్తున్నారు. విజయవాడ ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేదుక. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తుంటారు. అలాంటి సమయంలో అధికార యంత్రాంగం ప్రధానంగా దృష్టి పెట్టాల్సింది భక్తుల భద్రత, క్యూలైన్ల నిర్వహణ, మంచినీరు, ఆహారం, వైద్య సేవలపైనే. కానీ ఉత్సవ్, ఇతర ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ఇస్తున్న ప్రాధాన్యం భక్తుల సౌకర్యాలకు ఇవ్వడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

- ప్రభుత్వం ఒక్కరూపాయి ఖర్చు పెట్టదు.. పైగా తెలుగు తమ్ముళ్ల కలెక్షన్లు
- దసరా వేళ భక్తుల సౌకర్యాల కంటే ప్రచారానికే ప్రాధాన్యం
- ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు ఉపయోగం లేని ఉత్సవ్
- విజయవాడ చరిత్ర, సంస్కృతి, అభివృద్ధిని గాలికొదిలేసి పబ్లిసిటీ స్టంట్లు
- వెస్ట్రన్ కల్చర్ ను తీసుకొస్తున్నారన్న విమర్శలు
- చంద్రబాబు, లోకేష్, ఎంపీ చిన్ని పర్యవేక్షణలో దందాలన్న విమర్శలు
- సూపర్ సిక్స్, సూపర్ సెవెన్లు అమలు చేయకుండా మోసం
- అన్ని వర్గాలనూ వంచించి, ప్రజలు సంతోషంగా ఉన్నారంటూ ఉత్సవాలా?
- చంద్రబాబు ప్రభుత్వంపై విమర్శల వెల్లువ

భక్తుల కష్టాలు.. ప్రచార ఆర్భాటాలు!

దసరా శరన్నవరాత్రుల నేపథ్యంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. తొలి రోజు అమ్మవారి దర్శనానికి భక్తులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. క్యూలైన్లలో గంటల తరబడి నిలబడలేక అవస్థలు పడ్డారు. తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో భక్తులకు సౌకర్యాల కల్పనను పక్కనపెట్టి విజయవాడ ఉత్సవ్ పేరిట చంద్రబాబు ప్రభుత్వం నిమగ్నం కావడం చర్చనీయాంశమైంది. అధికార యంత్రాంగం అంతా ఆ పనుల్లో ఉండటం, ఉత్సవ్ పేరు చెప్పి పబ్లిసిటీ చేసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. సరస్ అని ఈ ఏడాది కొత్తగా అమలు చేస్తున్నారని, అధికారులు భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాల్సింది పోయి ఉత్సవ్ పైనే శ్రద్ధ పెట్టడం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

02

దోపిడోత్సవ్!

ఎంపీ చిన్ని ఆధ్వర్యంలో దందా


విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో ఉత్సవ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకవైపు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ గురించి, నామినేషన్ల గురించి హడావుడి జరుగుతోంది. మరోవైపు ఇంద్రకీలాద్రిపై ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నేతల డామినేషన్ తో సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ ఉత్సవ్ నిర్వహించాల్సిన అవసరం ఏముందని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఎంపీ చిన్ని తన బాధ్యతలు నిర్వర్తించకుండా రాజకీయం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాలకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాల్సింది పోయి వ్యాపారులపై దౌర్జన్యాలకు పాల్పడటం తీవ్ర చర్చనీయాంశమైంది.ప్రభుత్వం నిధులు ఖర్చు పెట్టదు కానీ వ్యాపారుల నుంచి వసూళ్లకు పాల్పడుతోందని, ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.25 వేలు వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నగరంలో ఉన్న పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్టులు,హోటళ్ల నిర్వాహకులు,వస్త్ర దుకాణాలు, వ్యాపార అసోసియేషన్లు, దాదాపు 200 అసోసియేషన్లు ఉన్నాయి. చాంబర్ ఆఫ్ కామర్స్ ఉంది.. వీటన్నింటినీ చేతిలో పెట్టుకుని.. దందాకు పాల్పడుతున్నారన్న విమర్శలున్నాయి.

పథకాల్లేవు, ప్రోత్సాహకాల్లేవు.. ఒత్తిళ్లే

ప్రస్తుతం రాష్ట్రంలో వ్యాపారులకు ఎక్కడా ప్రోత్సాహకాలు లేవు. మనీ సర్క్యులేషన్ లేక అవస్థలు పడుతున్నారు. వ్యాపారాలు అంతంత మాత్రంగానే ఉండడంతో భారంగా బతుకీడుస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో లైటింగ్ పెట్టాలని, డెకరేషన్ పెట్టాలని వ్యాపారులపై ఉత్సవ్ పేరుతో బెదిరింపులకు పాల్పడటం భావ్యం కాదని వాపోతున్నారు. వ్యాపారులపై ఇలా భారం వేయడం సమంజసం కాదంటున్నారు. భారీ ఎత్తున నిధులు వసూలు చేస్తున్నారని, గతేడాది కలెక్షన్లపై ఇప్పటికీ జమా ఖర్చుల లెక్కలు వెల్లడించలేదని ప్రతిపక్షం ఆరోపిస్తోంది. భారీ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరి నుంచి ఎంత సమీకరిస్తున్నారు? ఆ సొమ్మును ఏయే కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ఏడాది అయినా విరాళాలు, స్పాన్సర్‌షిప్‌లు, స్టాళ్ల కేటాయింపులు, టికెట్ల ఆదాయం, నిర్వహణ ఖర్చులకు సంబంధించిన సమగ్ర లెక్కలను బహిర్గతం చేయాలని వైయస్సార్ సీపీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ స్థలాలు, ప్రజా వసరులు, అధికార యంత్రాంగం సేవలను ఉత్సవాల కోసం వినియోగిస్తున్నట్లయితే వాటి వివరాలూ ప్రజలకు తెలియాల్సిందేనని వైయస్సార్ సీపీ స్పష్టం చేసింది. నగర ప్రజలపై ఈ తరహా దందాలు ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. పైగా ఇతర రాష్ట్రాల నుంచి పెద్దలను పిలిచి ఏదో జరిగిపోతున్నట్లు ప్రచారం చేసుకోవడం ఏంటని వైయస్సార్ సీపీ ప్రశ్నిస్తోంది.

బెజవాడ చరిత్రకు చోటెక్కడ?

విజయవాడ ఉత్సవ్‌లో నగర చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, అభివృద్ధికి కృషిచేసిన మహనీయులు, దాతలు, ప్రజాసంస్థల సేవలకు ప్రాధాన్యం ఎక్కడుందని ప్రతిపక్షం ప్రశ్నించింది. విజయవాడ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా ఎదిగిన ప్రస్థానం, నగర అభివృద్ధిలో కీలకమైన వ్యక్తులు, అన్నసత్రాల చరిత్ర వంటి అంశాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేసింది. ఇలాంటివి చెప్పకుండా డ్యాన్సులు, వినోద కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, వెస్ట్రన్ కల్చర్ తీసుకొస్తున్నారన్న విమర్శలు



దుర్గ గుడిలో భక్తుల ఇక్కట్లు...









గతేడాది కూడా వివాదాలమయమే..

2025లో నిర్వహించిన విజయవాడ ఉత్సవాల సందర్భంగా కూడా వివాదాలే కొనసాగాయి. మచిలీపట్నం గొడుగుపేట వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన గొల్లపూడి భూముల వినియోగం, విజయవాడ వైబ్రెంట్ సొసైటీ పాత్ర, స్టాళ్ల కేటాయింపులు, టికెట్ల ధరలపై వైయస్సార్ సీపీ ప్రశ్నించింది. ఆలయ భూములను ఇతర అవసరాలకు వినియోగించేందుకు ప్రయత్నించారని, నిధుల సమీకరణలో పారదర్శకత లేదని విమర్శలు వచ్చాయి.

సమాధానాలేవీ?

దసరా ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని, నగర ప్రజలకు సాంస్కృతిక ఆనందాన్ని అందించాలి. స్థానిక కళాకారులకు అవకాశాలు, చిన్న వ్యాపారులకు ఆదాయం, నగరానికి పర్యాటక గుర్తింపు రావడం ఉత్సవాల లక్ష్యాలు కావాలి. కానీ ఆ లక్ష్యాల సాధనలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటం నిర్వాహకుల బాధ్యత. వ్యాపారుల నుంచి సేకరిస్తున్న విరాళాల వివరాలేమిటి? గతేడాది ఆదాయ వ్యయ లెక్కలు? భక్తుల సౌకర్యాలపై వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారమేమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

ప్రభుత్వ స్థలాల్లో లక్షల అద్దెలా?

విజయవాడ ఉత్సవ్ నిర్వహణలో స్టాళ్ల కేటాయింపు, అద్దెల వ్యవహారంపై కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పున్నమి ఘాట్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల ప్రాంగణం వంటి ప్రభుత్వ స్థలాలను ఉత్సవాల కోసం వినియోగిస్తున్న నేపథ్యంలో వాటిపై వసూలు చేస్తున్న అద్దెలు లక్షల్లో ఉంటున్నాయన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వ స్థలాలను ఉత్సవాల కోసం ఉపయోగించుకుంటూ చిన్న వ్యాపారుల నుంచి ఇంత పెద్ద మొత్తంలో అద్దెలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని వైయస్సార్ సీపీ ప్రశ్నించింది. స్టాళ్లను ఏర్పాటు చేయాలని వ్యాపారులు, విద్యాసంస్థలపై ఒత్తిడి చేస్తున్నారన్న ఆరోపణలనూ ప్రస్తావించింది. టికెట్ల ద్వారా వచ్చే మొత్తం ఆదాయం ఎంత? అందులో కళాకారుల పారితోషికాలు, వేదికల ఏర్పాట్లు, ఇతర నిర్వహణ ఖర్చులకు ఎంత వెళ్తుంది? మిగిలిన నిధులను ఏ ప్రయోజనాలకు వినియోగిస్తారు? అనే వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేసింది.

వైఫల్యాల నుంచి డైవర్షన్.. పబ్లిసిటీ స్టంట్స్

సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అటకెక్కించిన చంద్రబాబు ప్రభుత్వం.. అడుగడుగునా స్కాములు, దోపిడీకి పాల్పడుతోందన్న విమర్శల నేపథ్యంలో వాటి నుంచి డైవర్షన్ కోసం ఇలాంటి పబ్లిసిటీ కార్యక్రమాలు చేపడుతోందన్న విమర్శలున్నాయి. రైతులకు గిట్టుబాటు ధరలు, ఎరువుల సరఫరా, మహిళల భద్రత, శాంతిభద్రతలు, డ్రగ్స్, గంజాయి కేసులు, డీఎస్సీ స్కామ్, కరువు, భూముల ధారాదత్తం,నిత్యావసరాల ధరల పెరుగుదల.. వంటి అంశాలపై సమాధానం చెప్పాల్సి వస్తుందని ప్రచార కార్యక్రమాలతో మభ్యపెడుతున్నారన్న విమర్శలున్నాయి. వీటికి తోడు గత ప్రభుత్వంలోని ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి అన్ని సంక్షేమ పథకాలు నిలిచిపోయి అన్ని వర్గాలు చితికిపోయి అవస్థలుపడుతున్నారు. ఈ క్రమంలో వారిని మరింత ఇబ్బందులు పెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న విమర్శలున్నాయి. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం, వారి సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యం కావాలని, ఉత్సవాల నిర్వహణతోపాటు సంక్షేమ హామీలు వెంటనే అమలు చేయాలని వైయస్సార్ సీపీ డిమాండ్ చేస్తోంది.

స్థానిక ఎన్నికల వేళ వైయస్ఆర్‌సీపీలోకి వలసల వెల్లువ!

- **గన్నవరం నుంచి కుప్పం వరకు టీడీపీ శ్రేణుల చేరికలు..**
- **పలు జిల్లాల్లో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన వైయస్ఆర్‌సీపీ నేతలు**
- **రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో చేరికలు.. నాయకులు, కార్యకర్తలకు స్వాగతం**

అమరావతి: రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పలు జిల్లాల్లో వైయస్ఆర్‌సీపీలో చేరికల కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కృష్ణా, వైఎస్సార్ కడప, నెల్లూరు, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లోని వివిధ నియోజకవర్గాల్లో టీడీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కొన్ని ప్రాంతాల్లో పార్టీ నాయకులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించడం, ప్రజా సమస్యలపై పనిచేయడంపై నాయకులు దిశానిర్దేశం చేశారు.

గన్నవరం, విజయవాడ గ్రామీణ ప్రాంతాల్లో చేరికలు

గన్నవరం: కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని ఇస్లాంపేటకు చెందిన సుమారు 100 మంది టీడీపీ కార్యకర్తలు వైయస్ఆర్‌సీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

నున్న: విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో వైయస్ఆర్‌సీపీ గ్రామ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, కొమ్మాకోట్లు, యార్కరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో టీడీపీ కుటుంబాల చేరిక

చల్లపల్లి మండలం – నడకుదురు: కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని నడకుదురు గ్రామంలో టీడీపీకి చెందిన పలు కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వారికి ఆయన వైయస్ఆర్‌సీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ప్రొద్దుటూరులో 40 కుటుంబాల చేరిక

వైఎస్సార్ కడప జిల్లా – ప్రొద్దుటూరు: పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న 13వ సచివాలయం పరిధిలో టీడీపీకి చెందిన సుమారు 40 కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. దివంగత మాజీ కౌన్సిలర్ వై.ఎస్. హమీద్ కుటుంబ సభ్యులు కూడా పార్టీలో చేరారు. వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా చేరిన వారికి స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల సభ్యులు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వేపల్లిలో 50 కుటుంబాల చేరిక

నెల్లూరు జిల్లా – పేదూరు: సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు మండలం పేదూరు గ్రామంలో టీడీపీకి చెందిన సుమారు 50 కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. తిక్కవరపు సనత్‌కుమార్‌రెడ్డి, తూపిలి ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాగుంట రామకృష్ణారెడ్డి, జగన్నాటి ఏడుకొండలు, సంగారు సారయ్య, సంగారపు శీనయ్య, నక్కా బాబు తదితర నాయకులకు మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వైయస్ఆర్‌సీపీ నాయకులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈసందర్భంగాకాకాణిగోవర్ధన్‌రెడ్డిమాట్లాడుతూదశాబ్దాలుగా టీడీపీలో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైయస్ఆర్‌సీపీలో చేరడం గమనించాల్సిన విషయమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీరుపై అసంతృప్తితో టీడీపీ శ్రేణులు పార్టీని వీడుతున్నాయని విమర్శించారు. తన పార్టీ వారికే తిరిగి కండువాలు కప్పి, ఇతర పార్టీల నుంచి చేరికలుగా ప్రచారం చేసుకుంటున్నారని సోమిరెడ్డిపై విమర్శలు గుప్పించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో వైయస్ఆర్‌సీపీలో చేరుతున్న వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొంటూ, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

డంగభద్రలో 30 కుటుంబాల చేరిక

పార్వతీపురం మన్యం జిల్లా – జియ్యమ్మవలస మండలం: డంగభద్ర గ్రామంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. గ్రామ వైస్ సర్పంచ్ లింగరోతు గోవింద నాయుడు, వార్డు సభ్యుడు రాగోలు గంగునాయుడు, గంట్యాడ గణపతి నాయుడు, వావులపల్లి తాతబాబుతో పాటు పలువురు నాయకులు, వారి కుటుంబ సభ్యులు పార్టీలో చేరారు. మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు, కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కుప్పంలో 12 కుటుంబాల చేరిక

- **చిత్తూరు జిల్లా – కుప్పం:** నియోజకవర్గంలోని అడవి బూదగురు పంచాయతీలో టీడీపీకి చెందిన సుమారు 12 కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ ఆధ్వర్యంలో, కుప్పం మండల కన్వీనర్ హెచ్.ఎం. మురుగేష్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కొత్తగా పార్టీలో చేరిన వారికి వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు.
- ఈ కార్యక్రమంలో ఎం. బాలకృష్ణ, ఏ. ముత్తుకరుప్పన్, వి. శేఖర్, ఎస్. సిద్ధప్ప, కె. సుబ్రమణ్యం, దొడతమ్మ, ఎం. సింగారవేలు, ఎం. జ్ఞానశేఖర్, అజిత్, రాజా, రజినీ, బి. మణి, దేవరాజ్, జనార్ధన్, తోటప్ప, కనకరాజ్, కొణ్ణప్ప, వీరభద్రన్, మహేంద్రన్, అరుణాచలం, మద్దప్ప తదితరులు వైయస్ఆర్‌సీపీలో చేరారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పార్టీ నాయకులు తెలిపారు.

స్థానిక ఎన్నికల సన్నద్ధతపై పార్టీ శ్రేణుల దృష్టి

వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో పార్టీ కండువాల పంపిణీతో పాటు నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కల్పించడం, స్థానిక స్థాయిలో సమన్వయాన్ని పెంపొందించడం ప్రధానంగా కనిపించింది. చేరికలతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయడం, గ్రామాలు, వార్డుల్లో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం, నాయకులు-కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగడం వంటి అంశాలపై పార్టీ నేతలు దృష్టి సారించారు.



గన్నవరం



ప్రొద్దుటూరు



కుప్పం



సర్వేపల్లి



డంగభద్ర

బాబాయి గొడ్డలి జపం ఆపి, నిజాలు నిరూపించే ధైర్యం ఉందా?

- చంద్రబాబుకు పేర్ని నాని సవాల్
- తప్పుడు కేసులతో వేధించినా వెనక్కి తగ్గని వల్లభనేని వంశీ..
- వైయస్ జగన్ నాయకత్వంలో మళ్లీ ప్రజాసేవకు సిద్ధం



కృష్ణా జిల్లా : గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పదేపదే వివేకానందరెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. బాబాయి హత్య కేసులో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమేయం ఉందని నిజంగా నమ్మితే, ఆ విషయాన్ని నిరూపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చంద్రబాబుకు సవాల్ విసిరారు. గన్నవరం నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడారు.

బాబాయి హత్య కేసుపై చంద్రబాబుకు ప్రశ్నలు

బాబాయి హత్య కేసును పదేపదే ప్రస్తావిస్తున్న టీడీపీ నేతలు, ఆ కేసులో నిజాలను నిరూపించేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని పేర్ని నాని ప్రశ్నించారు. చంద్రబాబు తనను తలుచుకుంటే ఐదు నిమిషాల్లో జగన్‌ను జైలులో పెడతానన్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నిజంగా అంత ధైర్యం ఉంటే బాబాయి హత్య కేసులో చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. ఆధారాలు లేకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

కేసులు, వేధింపులు ఎదురైనా వెనక్కి తగ్గని వంశీ

వల్లభనేని వంశీపై గతంలో నమోదైన కేసులను ప్రస్తావించిన పేర్ని నాని, 2014, 2015, 2018 సంవత్సరాలకు సంబంధించిన వివాదాలతో పాటు అనేక కేసుల ద్వారా ఆయనను వేధించారని ఆరోపించారు. భూ వివాదానికి సంబంధించిన కేసులోనూ వంశీని నిందితుడిగా చేర్చారని పేర్కొన్నారు. సుమారు 50 నుంచి 60 కేసులతో ఇబ్బందులకు గురిచేసినా వంశీ ధైర్యం కోల్పోలేదని అన్నారు.

జగన్ నాయకత్వంలో మళ్లీ ప్రజాసేవే లక్ష్యం

వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ, ప్రజల మద్దతుతో మళ్లీ అసెంబ్లీకి వెళ్లాలనే లక్ష్యంతో వల్లభనేని వంశీ ముందుకు సాగుతున్నారని పేర్ని నాని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థుల ఒత్తిళ్లకు లొంగకుండా, ఆత్మవిశ్వాసంతో ప్రజల్లో పనిచేస్తున్న వంశీని ఆయన అభినందించారు. ప్రత్యర్థులు ఎన్ని ఇబ్బందులు సృష్టించినా ప్రజల మన్ననలే అంతిమమని వ్యాఖ్యానించారు.



మున్సిపల్ ఎన్నికలకు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి

- డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్

అద్దంకి: అద్దంకి వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో పట్టణ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అద్దంకి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ హాజరై, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేస్తూ, అన్ని స్థానాల్లో వైయస్ఆర్‌సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేసి ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం పార్టీ కేడర్ సభ్యులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న వైయస్ఆర్‌సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రెంటచింతలలో వైయస్ఆర్‌సీపీ ఐడీ కార్డుల పంపిణీ

పల్నాడు జిల్లా: మాచర్ల నియోజకవర్గంలోని రెంటచింతల మండలంలో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

రెంటచింతల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా సమావేశం నిర్వహించారు.

కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు

- మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా



వైయస్ఆర్ జిల్లా: కడప నగరంలోని మరియాపురం 40వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ పాకా సురేష్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఉమైర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అంజాద్ బాషా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించడమే వైయస్ఆర్‌సీపీ లక్ష్యమన్నారు. ఎండనక, వాననక శ్రమించిన కార్యకర్తల సేవలను ఎప్పటికీ మరచిపోమని పేర్కొన్నారు. ఐడీ కార్డులు కేవలం గుర్తింపు కార్డులు మాత్రమే కాదని, పార్టీతో కార్యకర్తలకు ఉన్న అనుబంధానికి, వారి సేవలకు గుర్తుగా నిలుస్తాయని తెలిపారు. పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వారి కష్టమే పార్టీకి బలమని అంజాద్ బాషా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్‌లో ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని సూచించారు.

కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యురాలు మరియలు, నగర వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు ఆల్ఫోన్స్, ప్రదీప్, దేవదాస్, కేశవరెడ్డి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


స్థానిక సంస్థల ఎన్నికలకు వైయస్ఆర్‌సీపీ శ్రేణుల సమాయత్తం

- పెనుకొండ, పరిగి మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ



పెనుకొండ: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైయస్ఆర్‌సీపీ శ్రేణులను సిద్ధం చేసే దిశగా మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కార్యక్రమాలు నిర్వహించారు. పెనుకొండ మండలంలోని మునిమడుగు, గుట్టూరు, పరిగి మండలంలోని కొడిగెనహళ్లి, శ్రీరంగరాజుపల్లి గ్రామ పంచాయతీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై దృష్టి సారించాలని ఉషశ్రీ చరణ్ సూచించారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తూ, అందరూ ఐకమత్యంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో భాగంగా గ్రామాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించుకోవాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఎన్నికలకు సమష్టిగా సిద్ధం కావాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

Social Buzz









స్థానిక ఎన్నికల్లో అనుబంధ విభాగాలు కీలక పాత్ర పోషించాలి

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

తాడేపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అనుబంధ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ, గ్రామస్థాయి వరకు పార్టీ శక్తినిపూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్లతో జరిగిన సమావేశంలో ఆయన ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ప్రతి విభాగం తనకు సంబంధించిన ప్రజా సమస్యలను గుర్తించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయి వరకు విస్తరించాలని సూచించారు.

నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకు అప్రమత్తంగా ఉండాలి

స్థానికసంస్థలఎన్నికల్లోరిజర్వేషన్లు,నామినేషన్లు, పోలింగ్, కౌంటింగ్ వంటి ప్రతి దశలో పార్టీ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సజ్జల సూచించారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర అవసరమైన ధ్రువపత్రాల జారీలో జాప్యం, నామినేషన్లకు అడ్డంకులు, పోలీసుల ద్వారా అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి స్థానానికి ఒక అభ్యర్థితోనే సరిపెట్టకుండా రెండు మూడు ప్రత్యామ్నాయాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.నామినేషన్ల నుంచి



బ్యాలెట్ బాక్సుల భద్రత వరకు ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు.

సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీకి రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు బలమైన ఆర్గనైజేషనల్ నెట్‌వర్క్ ఉందని సజ్జల పేర్కొన్నారు. మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు, బీసీలు, ఎస్సీలు, మైనారిటీలు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా అనుబంధ విభాగాలు గుర్తించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, యువత ఉపాధి, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, ఎరువులు, విత్తనాలు, ఉద్యోగుల సమస్యలు, నిత్యావసర ధరలు, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల వంటి స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని తెలిపారు.



11 లక్షల అనుబంధ విభాగాల శక్తిని వినియోగించాలి: ఆలూరు సాంబశివారెడ్డి

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల ఇన్‌చార్జి ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత వ్యవస్థలో దాదాపు 14 లక్షల మంది ఉండగా, అనుబంధ విభాగాల ద్వారా ఉన్న శక్తిని గ్రామస్థాయి వరకు వినియోగించుకోవాలని అన్నారు. ప్రచారం, సోషల్ మీడియా, బూత్ నిర్వహణ, అభ్యర్థుల ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో ఈ విభాగాలు కీలకంగా పనిచేయాలని సూచించారు. ప్రతి విభాగం తనకు సంబంధించిన సమస్యలపై చిన్న వీడియోలు, డిజిటల్ కంటెంట్ రూపొందించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.



ప్రధాన పాత్ర పోషించాలి: లేళ్ల అప్పిరెడ్డి

వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లలో మహిళా, యువజన, విద్యార్థి, రైతు, బీసీ, ఎస్సీ తదితర అనుబంధ విభాగాలు ప్రజా సమస్యలపై నిర్వహించిన కార్యక్రమాలను అభినందించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచారం నుంచి అభ్యర్థులకు సహకారం, బూత్ ఏజెంట్ల బాధ్యతలు, కౌంటింగ్ వరకు అనుబంధ విభాగాలు ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు సమన్వయంతో పనిచేసి పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



మహిళలు, ప్రజా సమస్యలను సోషల్ మీడియాలో విస్తృతంగా తీసుకెళ్లాలి: వరుదు కళ్యాణి

వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వన్ మినిట్ రీల్స్, చిన్న వీడియోల ద్వారా ఎన్నికల హామీల అమలు పరిస్థితి, ప్రజా సమస్యలను వివరించాలని అన్నారు. మహిళా విభాగం ఇప్పటికే మహిళల సమస్యలపై పలు కార్యక్రమాలు నిర్వహించిందని, ఇతర అనుబంధ విభాగాల కార్యక్రమాల్లోనూ మహిళలు చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకత్వం అప్పగించే బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

బీసీలకు చేసిన మోసానికి చంద్రబాబు రాజీనామా చేయాలి

మాజీ ఎంపీ తలారి రంగయ్య

అనంతపురం: బీసీలకు 34 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, ఇప్పుడు 25.18 శాతానికే పరిమితం చేయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు వెన్నుపోటు పొడిచారని మాజీ ఎంపీ తలారి రంగయ్య విమర్శించారు. బీసీలకుఇచ్చినహామీనినెరవేర్చలేకపోతే నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, బీసీలకు న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.

న్యాయస్థానాల్లో ఎదురుదెబ్బలు.. అయినా మారని ప్రభుత్వ వైఖరి

చంద్రబాబు, పవన్ కల్యాణ్ విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోలో బీసీలకు 34 శాతం రాజకీయ రిజర్వేషన్లు, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని హామీ ఇచ్చారని రంగయ్య గుర్తుచేశారు. అయితే, బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. పది రోజుల వ్యవధిలో హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ప్రభుత్వ నిర్ణయాలకు ఎదురుదెబ్బలు తగిలినా, తన వైఖరిని సమీక్షించుకోవడం లేదని



అన్నారు. న్యాయస్థానాల్లో నిలబడలేని నిర్ణయాలతో బీసీల ఆశలను దెబ్బతీయడం సరికాదని పేర్కొన్నారు.

జయలలిత మాదిరిగా కేంద్రంతో పోరాడాలి

గతంలో నీలం సంజీవరెడ్డి, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వంటి ముఖ్యమంత్రులు తమ నిర్ణయాలను న్యాయస్థానాలు తప్పుపట్టిన సందర్భాల్లో నైతిక బాధ్యతకు ప్రాధాన్యం ఇచ్చారని రంగయ్య గుర్తుచేశారు. చంద్రబాబుకు నిజంగా రాయలసీమ పౌరుషం ఉంటే బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేదంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మాదిరిగా కేంద్రంతో పోరాడి బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చర్చించి 34 శాతం రిజర్వేషన్లు సాధించాలని కోరారు.

బీసీల వెనుకబాటుతనంపై శాస్త్రీయ అధ్యయనం అవసరం

బీసీల రాజకీయ వెనుకబాటుతనాన్ని నిరూపించేందుకు సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్‌ను పూర్తిస్థాయిలో అనుసరించాలని రంగయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్య లోటును గుర్తించేందుకు ప్రత్యేక అధ్యయనం చేపట్టి, వార్డు, పంచాయతీ, మున్సిపాలిటీ స్థాయిలో శాస్త్రీయమైన ఇంపిరికల్ డేటాను సేకరించాలని సూచించారు. రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ ద్వారా అవసరమైన ఆధారాలను సేకరించి, న్యాయస్థానాల్లో నిలబడే విధంగా రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. కేవలం సర్వేలు, కమిషన్ల ఏర్పాటు మాత్రమే కాకుండా బీసీలకు హక్కులు కల్పించడమే అసలైన లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, హక్కులు, సంక్షేమంపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని తలారి రంగయ్య డిమాండ్ చేశారు. బీసీలకు నిజంగా మేలు చేసే చర్యలు చేపడితే స్వాగతిస్తామని, వారి హక్కులకు నష్టం కలిగితే వైయస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.



మైదుకూరులో వైయస్ఆర్‌సీపీలోకి 200 కుటుంబాల చేరిక

కండువాలు కప్పి ఆహ్వానించిన వైయస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులు

మైదుకూరు: వైయస్ఆర్ కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని మహబూబ్‌నగర్ 7వ వార్డులో వైయస్ఆర్‌సీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ వార్డుకు చెందిన సుమారు 200 కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కుటుంబాలకు నాయకులు స్వాగతం పలికారు. వార్డులో పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలి

మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి



ఏలూరు జిల్లా: దెందులూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆదేశాల మేరకు దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామంలో వైయస్ఆర్‌సీపీ వివిధ కమిటీల్లో నూతనంగా నియమితులైన నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, వైయస్ఆర్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు నిట్ట లీలానలకాంతం, రాష్ట్ర కార్యదర్శులు ధూళిపాళ నాగేంద్ర వరప్రసాద్, కట్టా ఏసుబాబు, కొవ్వలి గ్రామ పార్టీ అధ్యక్షుడు కాటి సుధాకర్, దెందులూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు కొలుసు గణపతి, మండల ప్రధాన కార్యదర్శి నల్లూరి వెంకట రామయ్య, యలమర్తి సత్తిబాబు, రాజు, ముప్పవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు మధు, జిల్లా ఎస్సీ విభాగ కార్యదర్శి మురళి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పర్వతనేని సుధీర్, శ్రీరామవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు అక్కినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రహస్య జీవోలతో పారదర్శక పాలన అందిస్తున్నారా?

- 28 నెలల్లో 434 రహస్య జీవోలకు సమాధానం చెప్పాలి : వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి డిమాండ్
- పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖలో 18 రహస్య జీవోలు
- అత్యధికంగా రెవెన్యూ శాఖలో 181, హోమ్ డిపార్ట్‌మెంట్‌లో 83, ఫైనాన్స్‌లో 24
- రహస్య జీవోలతో ప్రజాధనాన్ని దోచుకునేందుకు తెరవెనుక కూటమి కుట్రలు



తాడేపల్లి: అధికారంలోకి వస్తే పారదర్శక పరిపాలన ఇస్తామని గొప్పలు చెప్పుకున్న చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు, ప్రభుత్వం ఏర్పాటైన 28 నెలల కాలంలో, అత్యంత గోప్యంగా ఎవరికీ తెలియకుండా ఏకంగా 434 రహస్య జీవోలను విడుదల చేయాల్సిన అవసరం ఏముందని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి సూటిగా ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రహస్య జీవోలతో ప్రజాధనాన్ని దోచుకునేందుకు తెరవెనుక కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. పరిపాలనలో పారదర్శకత లేకపోవడానికి ఈ రహస్య జీవోలే నిదర్శనమని కారుమూరి ఈ నెలలోనే 11 జీవోలు వెలువడినట్లు ఆయన పేర్కొన్నారు. అత్యధికంగా రెవెన్యూ శాఖలో 181, హోమ్ డిపార్ట్‌మెంట్‌లో 83, ఫైనాన్స్‌లో 24, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖలో 18 రహస్య జీవోలను జారీ చేశారని వివరించారు. 20142019 మధ్య గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనూ 1,729 కాన్ఫిడెన్షియల్ జీవోలు జారీ అయ్యాయని ఆయన ప్రస్తావించారు. సెప్టెంబర్‌లో 15 రహస్య జీవోలు విడుదల కాగా, 2026 అక్టోబర్ 12 నాటికి ఈ జీవోల్లో ఏముంది? ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారు? ప్రజలకు తెలియాల్సిన ప్రభుత్వ నిర్ణయాలను ఎందుకు దాస్తున్నారు? చంద్రబాబు ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలి. 2024 జూలై 25న హోం శాఖ నుంచి తొలి రహస్య జీవో విడుదలైంది. 2026 అక్టోబర్ 9 నాటికి మొత్తం 434 రహస్య జీవోలు విడుదలయ్యాయి. ఒక ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తే జీవోలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కానీ ఈ

ఆయన ఇంకా ఏమన్నారంటే...

ప్రభుత్వ నిర్ణయాలను ఎందుకు దాస్తున్నారు?

కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 28 నెలల కాలంలో ప్రజలకు తెలియకుండా ఏకంగా 434 రహస్య జీవోలు విడుదల చేశారు. అసలు ప్రభుత్వం మాత్రం పెద్ద సంఖ్యలో జీవోలను రహస్యంగా ఉంచుతోంది. 2014 నుంచి 2019 వరకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 1,729 కాన్ఫిడెన్షియల్ జీవోలు ఇచ్చారు. ఇప్పుడు కేవలం 28 నెలల్లోనే 434 రహస్య జీవోలు ఇచ్చారు. సెప్టెంబర్‌లో 15 జీవోలు, అక్టోబర్ 12వ తేదీ నాటికే ఈ నెలలో 11 రహస్య జీవోలు విడుదలయ్యాయి. దాదాపు ప్రతి రెండు రోజులకు ఒక రహస్య జీవో విడుదలవుతోంది. ఇంత రహస్యంగా ప్రభుత్వం ఏం చేస్తోంది?

రెవెన్యూ శాఖలో అత్యధికంగా 181 రహస్య జీవోలు

శాఖలవారీగా చూస్తే రెవెన్యూ శాఖలో అత్యధికంగా 181 రహస్య జీవోలు విడుదలయ్యాయి. హోం శాఖలో 83, ఆర్థిక శాఖలో 24, పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 18 రహస్య జీవోలు ఇచ్చారు. అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు సంబంధించిన జీవోలను కూడా రహస్యంగా ఉంచారు. రెవెన్యూ శాఖ అంటే భూములు, ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే శాఖ. అలాంటి శాఖలో 181 జీవోలను రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏమొచ్చింది? హోం శాఖలో 83 జీవోల్లో ఏముంది? ఆర్థిక శాఖలో 24 జీవోల్లో ఏముంది? పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న శాఖల్లో రహస్యంగా ఉంచాల్సిన అంశాలేమున్నాయి? ప్రభుత్వం వెంటనే దీనిపై వివరణ ఇవ్వాలి.

మేమొచ్చాక రహస్య జీవోల గుట్టు తేలుస్తాం:

చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ గతంలో పారదర్శక పాలన అందిస్తామని, ప్రభుత్వ జీవోలన్నింటినీ ఆన్‌లైన్‌లో పెడతామని చెప్పారు. మరి ఇప్పుడు 434 జీవోలను ఎందుకు రహస్యంగా ఉంచారు? పారదర్శకతకు పెద్దపీట వేస్తామని చెప్పిన మీరు ప్రజలకు సమాధానం చెప్పాలి. మంచి ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటే సరిపోదు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు తెలిసేలా ఉండాలి. ప్రజలకు జవాబుదారీగా పాలన సాగించాలి. ఏ ప్రాతిపదికన కేటాయించారు? ఈ రహస్య జీవోల ద్వారా ఎవరికైనా అనుచిత ప్రయోజనాలు కల్పించారా? భూముల కేటాయింపుల్లో ఏమైనా అక్రమాలు జరిగాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాలి. ప్రతి రహస్య జీవోలో ఏముందో ప్రజలకు తెలియాలి. ఈ ప్రభుత్వం వివరణ ఇవ్వకపోతే భవిష్యత్తులో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రతి జీవో వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీస్తాం.

తమ్ముళ్లు పదవుల్లో ఉన్నారనే చిరంజీవి పాగడ్తలు:

ఆంధ్రప్రదేశ్‌లో తన కుటుంబ సభ్యులంతా పదవుల్లో ఉన్నారు కాబట్టే ప్రభుత్వం బాగా పనిచేస్తోందని చిరంజీవి చెబుతుండొచ్చు. పైగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీకి లబ్ధి చేకూర్చడంలో భాగంగానే ఆయన అలా మాట్లాడి ఉండొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో రోడ్లు బాగున్నాయని మెగాస్టార్ చిరంజీవి గారు చేసిన వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనం. రాష్ట్రంలో వాస్తవ పరిస్థితులను ఒక్కసారి పరిశీలిస్తే రాజధాని అమరావతిలో హైకోర్టుకు వెళ్లే దారిలోనే గజానికి ఓ గొయ్యి, అడుగుకో గుంత అన్న పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని ఈనాడు పత్రిక కూడా ప్రచురించింది. దీంతోపాటు రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు, బియ్యం ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఏపీ ఎన్నికల్లో అవకతవకలపైనా ఈసీ సమాధానం చెప్పాలి:

ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆయన రాజీనామా చేయాలనే డిమాండ్‌ను వైఎస్సార్సీపీ సమర్థిస్తోంది. వైఎస్ జగన్ గారు గతంలోనే ఎన్నికల ప్రక్రియలో అవకతవకలపై ప్రశ్నించారు. వీవీప్యాట్ స్లిప్పుల అంశంపై వైఎస్సార్సీపీ న్యాయపోరాటం చేసింది. 2024లో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ప్రక్రియపై మాకు కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. పోలింగ్ ముగిసిన తర్వాత పోలింగ్ శాతాల వివరాల ప్రకటనలో జరిగిన జాప్యం, ఫామ్20ను ఆలస్యంగా అప్‌లోడ్ చేయడం, వీవీప్యాట్ స్లిప్పుల నిర్వహణ వంటి అంశాలపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలి. పోలింగ్ ముగిసే సమయానికి ప్రకటించిన వివరాలకు, ఆ తర్వాత వెల్లడించిన పోలింగ్ శాతాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలపై ప్రజల్లో ఎన్నో అనుమానాలున్నాయి. అర్ధరాత్రి వేళ సుమారు 48 లక్షల ఓట్లు, 12 శాతం అదనపు పోలింగ్‌కు సంబంధించి చేస్తున్న ఆరోపణలపై ఇంతవరకు సరైన సమాధానం రాలేదు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఎన్నికల సంఘం అన్ని సందేహాలకు రికార్డుల ఆధారంగా సమాధానం చెప్పాలి. 2024 ఎన్నికల్లో కూటమి ప్రజాభిమానంతో గెలవలేదని, ఎన్నికల ప్రక్రియపై ఉన్న అనుమానాలను చూస్తే ఎవరైనా చెబుతారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా పనిచేయాలి.

మేము ఎన్‌డీఏ కూటమిలోనూ లేము, ఇండియా కూటమిలోనూ లేము. ఏ కూటమిలో చేరాలనే ఆలోచన కూడా మాకు లేదు. మా రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై, ప్రజల ప్రయోజనాలపై మాత్రమే మేము ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం. ఎన్నికల పారదర్శకత విషయంలోనూ మేము ఇదే వైఖరితో ఉన్నామని కారుమూరి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.



నిరుపేదలకు స్థలాలు అప్పగించే వరకు పోరాటం

- మాజీ ఎంపీ మార్గాని భరత్


రాజమహేంద్రవరం: నిరుపేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలాల పట్టాల ప్రకారం 25 వేల కుటుంబాలకు స్థలాలు స్వాధీనం చేసే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ స్పష్టం చేశారు. పట్టాలు నకిలీవని నిరూపిస్తే అంబేద్కర్ విగ్రహం వద్ద క్షమాపణ చెబుతానని, నిరూపించలేకపోతే ఈవీఎం ఎమ్మెల్యే రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటారా అని సవాల్ విసిరారు. కానవరం, కాపవరం, పల్లకడియం, బురుగుపూడి ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాల ప్రకారం స్థలాలు అప్పగించాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నిరుపేదల హక్కులను కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే లబ్ధిదారులను స్వయంగా స్థలాల వద్దకు తీసుకెళ్తామని భరత్ తెలిపారు.

స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులకు తక్షణం సర్టిఫికెట్లు జారీ చేయాలి

- సాంకేతిక సమస్యల పేరుతో అంతరాయాలు లేకుండా చూడాలి
- జాప్యం వల్ల ఏ దరఖాస్తుదారుడూ పోటీ చేసే అవకాశం కోల్పోకూడదు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను కోరిన వైఎస్సార్సీపీ

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు కులం/కమ్యూనిటీ సర్టిఫికెట్లు, నోడ్యూస్/NOC సర్టిఫికెట్లు పొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంపై పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఇవాళ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు మరోసారి లేఖ రాశారు. గతంలో అక్టోబర్ 1, 5 తేదీల్లో ఈ మేరకు సమర్పించిన రెండు వినతిపత్రాలకు కొనసాగింపుగా ఆయన ఎస్ఈసీకి ఈ లేఖ రాశారు. ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు తక్షణం కావాల్సి సర్టిఫికెట్లు జారీ అయ్యేలా చూడాలని, ఇందులో జాప్యం కారణంగా ఏ దరఖాస్తుదారుడూ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలని లేళ్ల అప్పిరెడ్డి కోరారు.

రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కులం, నో డ్యూస్/ఎన్వోసీ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నా, వారికి సకాలంలో అవి అందడం లేదని ఇప్పటికే రెండుసార్లు విజ్ఞాపనలు



Yuvajana Sramika Rythu Congress Party

Date: 12.10.2026
Place: Tadepalli

To
The State Election Commissioner
Andhra Pradesh State Election Commission
Vijayawada, Andhra Pradesh

Copy to:
Election Commission of India
Nirvachan Sadan,
New Delhi – 110001.

Subject: Continued delay in issuing caste/community and No-Dues/NOC certificates - Request for immediate directions to district authorities

References: Our representations dated 01.10.2026 and 05.10.2026.

Respected Sir,

I write in continuation of the above two representations, in which the YSR Congress Party brought to your notice the difficulties faced by prospective candidates in obtaining caste/community certificates and No-Dues/NOC certificates for the forthcoming local body elections.

Despite these complaints, we continue to receive reports that applicants are unable to obtain the required certificates. There appears to be no effective response at the field level, and the difficulties raised in our earlier letters remain unresolved.

With the election schedule expected to be announced shortly, these delays require your urgent attention. Prospective candidates need these certificates to complete the nomination process wherever required. Continued delay could prevent eligible persons from filing their nominations and participating in the elections.

We therefore request the Commission to issue immediate directions to all District Collectors, District Election Authorities and other competent officials to ensure that eligible applicants

receive these certificates through Village and Ward Secretariats without further delay. Pending applications should be cleared urgently, and fresh applications should be processed promptly, without discrimination.

ఇచ్చామని, అయినా ఇప్పటికీ అవసరమైన సర్టిఫికెట్లు పొందడంలో దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమకు సమాచారం అందుతోందని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఎస్ఈసీకి రాసిన లేఖలో తెలిపారు. తమ ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో తగిన స్పందన కనిపించడం లేదని, తాము గత లేఖల్లో ప్రస్తావించిన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆయన గుర్తుచేశారు.

త్వరలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉన్నందున, ఈ జాప్యాలపై అత్యవసరంగా దృష్టి సారించాలని ఎస్ఈసీని లేళ్ల అప్పిరెడ్డి కోరారు. నామినేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి అవసరమైన చోట ఈ సర్టిఫికెట్లను అభ్యర్థులు పొందాల్సి ఉంటుందని, జాప్యం కొనసాగితే, అర్హులైన వ్యక్తులు తమ నామినేషన్లు దాఖలు చేయలేక ఎన్నికల్లో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన గుర్తుచేశారు. అందువల్ల, అర్హులైన దరఖాస్తుదారులకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఎలాంటి మరింత జాప్యం లేకుండా ఈ సర్టిఫికెట్లు అందేలా అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఇతర సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని కమిషన్‌ను కోరారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన ఎస్ఈసీని కోరారు. కొత్తగా వచ్చే దరఖాస్తులను కూడా ఎలాంటి వివక్ష లేకుండా సత్వరమే ప్రాసెస్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సాంకేతిక సమస్యల వల్ల సేవలకు అంతరాయం కలిగితే, సర్టిఫికెట్ల జారీ నిరంతరంగా కొనసాగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా అధికారులు ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షిస్తూ, పరిపాలనా జాప్యం కారణంగా ఏ ఒక్క అర్హుడైన దరఖాస్తుదారుడూ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని కోరారు. రాబోయే ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కమిషన్ తక్షణమే జోక్యం చేసుకోవాలని, అలాగే తమ వినతిపత్రాలపై తీసుకున్న చర్యలను తెలియజేయాలని ఎస్ఈసీకి రాసిన లేఖలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కోరారు. ఈ లేఖకు గతంలో ఎన్నికల కమిషన్ కు రాసిన రెండు లేఖల ప్రతుల్ని ఈ లేఖకు జత చేశారు. అలాగే కేంద్ర ఎన్నికల కమిషన్ కు సైతం ఈ లేఖతో పాటు గత లేఖల ప్రతుల్ని కూడా పంపారు.